# భారత నౌకాదళ పౌర ఉద్యోగుల సహకార సంఘం లిమిటెడ్

# THE INDIAN NAVY CIVIL EMPLOYEES CO-OPERATIVE SOCIETY LTD.


**Regd. No. B. 1107**

**D-Block, 2nd Floor, HQENC Annexe Building, Naval Base,**

**VISAKHAPATNAM - 530 014**

**Phones : 2812661, Cell: 9848608953 9553150354**

**website : www.incecs.com Email id : incecs@gmail.com**


## 2025-26 వార్షిక ద్వితీయార్ధ ప్రతినిధుల మహాజన సభ

## 2025 - 26 SECOND BI-ANNUAL REPRESENTATIVE GENERAL BODY

తేది : 24-03-2026 సమయం : సా॥ 6:00 గం॥లకు

Date : 24-03-2026 Time : 6:00 PM

స్థలం : కళా మేఘ కమ్యూనిటీ హాల్ (ఎసి), మేఘాద్రిపేట కోలనీ, విశాఖపట్నం-08

**Place : Kalamegha Community Hall (A/C), Meghadripeta Colony, Visakhapatnam-08**

# 2025-26 వార్షిక ద్వితీయార్థ ప్రతినిధుల మహాజనసభ

**తేది : 24-03-2026 (మంగళవారం) సమయం : సా. 6.00 గంటలకు**

**స్థలం : కళా మేఘ కమ్యూనిటీ హాల్ (ఎసి), మేఘాద్రిపేట కోలనీ, విశాఖపట్నం-08**

**ఎజెండా :**

1. సంతాప తీర్మానం
2. కార్యదర్శి నివేదిక
3. 2026-27 ఆర్థిక సంవత్సరపు ప్రతిపాదిత బడ్జెట్ ను అమోదించుట
4. ప్రమాద, ఆరోగ్య బీమా పథకాలు కొనసాగించుట
5. డి బి ఎఫ్ పథకానికి చేయు సవరణలు ఆమోదించుట
6. ఋణపరిమితి పెంపు
7. వరుసగా మూడు మహాజన సభలకు హాజరు కాని వారి గురించి
8. స్కూల్ ఆర్ డి పథకం కొనసాగించుట
9. విద్యా ప్రోత్సాహక బహుమతులు కొనసాగించుట
10. బకాయిదారులపై చర్యలు
11. అధ్యక్షుని అనుమతితో ఇతరములు

పాలకవర్గం తరపున
**యడ్ల అంజని రాజేష్**
కార్యదర్శి

విశాఖపట్టణం
తేది 10-3-2026

# 2025-26 Second Bi-Annual Representative General Body

**Date : 24-03-2026 (Tuesday) Time : 6.00 PM**
**Place : Kalamegha Community Hall (A/C), Meghadripeta Colony, Visakhapatnam-08**

**Agenda:**

1. Condolence Resolution
2. Secretary's Report
3. Approval of the Proposed Budget for the Financial Year 2026-27
4. Continuation of PA and Mediclaim Insurance Schemes
5. To Approval of Amendments to the DBF Scheme
6. Enhancement of Loans
7. About Representatives absent for three consecutive General Body Meetings
8. Continuation of School RD Scheme
9. Continuation of Educational Merit Scholarships
10. Action on Defaulters
11. Any Other agenda with the Permission of the Chair

on behalf of the
Board of Management
**Y ANJANI RAJESH**
Secretary

Visakhapatnam
10-03-2026.

## ఆహ్వానం

2025-26 ఆర్థిక సంవత్సరంలో గడిచిన 11 నెలల కార్యకలాపాలను పరిశీలించి, 2026-27 ఆర్థిక సంవత్సరపు ప్రతిపాదిత బడ్జెట్ ను ఆమోదించుటకు, రాబోయే కాలంలో సొసైటి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించుటకు తేది 24-03-2026న మంగళవారం జరుగు మహాజనసభకు ప్రతినిధులు అందరూ హాజరై సభను జయప్రదం చేయాలని కోరుచున్నాము.

**ఎజెండా 1 : సంతాప తీర్మానం:** తేది 30-08-2025 నుండి నేటి వరకు మరణించిన సభ్యులందరికీ మహాజన సభ సంతాపం తెలియజేస్తుంది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది.

**ఎజెండా 2 కార్యదర్శి నివేదిక :**

**ఎ) ఆర్థిక కార్యకలాపాలు :** గత మహాజన సభ నుండి తేది. 10-03-2026 వరకు సభ్యులకు రూ. 58,19,38,534/-లు రుణాలుగా అందించాము. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 91,16,99,026/-లు మన స్వంత నిధుల నుండి ఋణాలుగా ఇచ్చాము. దీనితో మన సొసైటీ సభ్యులకు ఇచ్చిన రుణాలు మొత్తం 262,94,59,143/- రూపాయలకు చేరుకున్నాయి. ఈ మధ్యకాలంలో రూ. 13,94,01,744/- లను సభ్యులు వారి ఫిక్సెడ్ డిపాజిట్లను విత్ డ్రా చేసుకున్నారు. అలాగే ఈ మధ్యకాలంలో రూ. 14,80,23,189/-లు తీసుకోవడం వలన మన ఫిక్సెడ్ డిపాజిట్లు మొత్తం రూ. 150,00,64,639/-లకు చేరుకున్నాయి.

**బి) డిఆర్‌బిఎఫ్ (DRBF) :** మరణించిన మన సొసైటి సభ్యుని కుటుంబ సభ్యులకు సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకం రూపొందింది. అలాగే ఎప్పటికప్పుడు మరణాల రేటును అంచనా వేస్తూ నిధుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఈ పథకానికి సవరణలు చేసుకుంటున్నాము. సిఐటియు దాని మిత్రులు బాధ్యతలు చేపట్టిన నాటికి రూ. 62,622/-లు డి అర్ బి ఎఫ్ నిధులు ఉండేవి. నేడు ఆ నిధులు 53.28 కోట్ల రూపాయలు ఉన్నాయి. సభ్యుడు చెల్లించే నెలవారీ రుసుము

## INVITATION

All the Member Delegates of the Society are cordially invited to attend the Representative General Body Meeting scheduled to be held on 24-03-2026 to review the performance of the Society for the last 11 months of the financial year 2025–26 and to accept the proposed budget for the year 2026-27 and other proposals. All the delegates are requested to attend and make success the General Body.

**AGENDA 1 : CONDOLENCE RESOLUTION** :We pay respectful homage to all the Members who have passed away between 30-08-2025 and till date. We express our deep sorrow and sympathy to the bereaved families.

**AGENDA 2 : SECRETARY'S REPORT:**

**a) Financial Activities:** From the last General Body Meeting till 10-03-2026, we have disbursed loans of Rs.58,19,38,534/- to the members. During the current financial year, we have disbursed a total of loans of Rs. 91,16,99,026/- and the total amount of loans issued to members is Rs. 262,94,59,143/-. In this period, members have withdrawn their fixed deposits of Rs. 13,94,01,744/-. At the same time, members have deposited an amount of Rs. 14,80,23,189/- in this period. Now the total Fixed Deposits with the society as of today is Rs. 150,00,64,639/-.

**b) DRBF(Death Cum Retirement Benefit Fund):** This scheme is introduced to assist the family members of a deceased member of our society. From time to time, amendments are being made to this scheme by assessing the mortality rate and keeping in view the availability of funds. At the time when CITU and its allies assumed responsibility, the DRBF fund had a balance of Rs. 62,622/-. Today those funds have increased to Rs. 53.28 Crores. Without

రూ. 250/-లకు ఎటువంటి మార్పు చేయకుండానే సహాయాన్ని క్రమానుగతంగా పెంచుకుంటూ వచ్చి, నేడు ఆ మొత్తాన్ని 3 లక్షల రూపాయలకు పెంచి తేది 1-04-2024 నుండి చెల్లిస్తున్నాము.

సొసైటి పరిధిలో మరణాల సంఖ్య 2008 నుండి నేటి వరకు క్రమానుగతంగా తగ్గడంతో నెలవారీ రుసుమును పెంచకుండానే మరణ సహాయాన్ని పెంచుకోగలుగుతున్నాము. ఈ పథకం ప్రారంభించినప్పుడు రిటైర్ అయిన సభ్యులకు వారు చెల్లించిన మొత్తం రుసుములో కేవలం 50 శాతం మాత్రమే చెల్లించేవారు. ఇప్పుడు సభ్యుడు చెల్లించిన రుసుముల మొత్తముపై ఫిక్సెడ్ డిపాజిట్ మీద చెల్లిస్తున్న వడ్డీలో సగము (నాలుగు శాతం)ను తేది 1-4-2019 నుండి చెల్లిస్తున్నాము. ఈ పథకంలో రుణమాఫీ పథకాన్ని అంతర్భాగం చేయడం జరిగింది.

**సి) రుణమాఫీ పథకం :** మరణించిన సొసైటి సభ్యుల యొక్క రుణము వారి కుటుంబ సభ్యులకి గాని, స్యూరిటీదారులకు గాని భారం కాకూడదన్న మన అందరి కోరిక మేరకు తేది 1-4-2019 నుండి ఈ పథకాన్ని అమలు జరుపుతున్నాము. రుణాలపై వసూలు చేస్తున్న 9 శాతం వడ్డీలో దీనికి 0.5 శాతం వడ్డీని ఈ పథకానికి కేటాయిస్తున్నాము. గడచిన 11నెలల కాలంలో 8 మంది సభ్యులు మరణించారు. దిగువ పట్టికలో తెలిపిన ప్రకారం ఈ పథకం క్రింద రుణ బకాయి ఉన్న ఇద్దరు(2)సభ్యులకు 5,48,421/- లక్షల రూపాయల రుణాన్ని మాఫీ చేయడం జరిగింది. ఈ పథకం ప్రారంభించి 7 సంవత్సరాలు కావస్తున్నది. మన అంచనాలకు అణుగుణంగానే ఈ రుణమాఫీ పథకం నడుస్తున్నదని సభ్యులు గమనించగలరు.

making any change to the monthly subscription of Rs. 250/- paid by each member, the assistance amount has been gradually increased and presently it has been enhanced to Rs. 3,00,000/-, which is being paid from 01-04-2024.

As the number of deaths within the Society has been gradually decreasing from 2008 till date, we have been able to increase the death assistance amount without increasing the monthly subscription. At the time of inception of this scheme, retired members were paid only 50 percent of the total subscription by them. Now, with effect from 01-04-2019, half of the interest (4%) being paid on Fixed Deposits is being paid on the total subscription made by the member. The loan waiver scheme has been made an interlinking of this scheme.

**c) Loan Waiver Scheme: :** This scheme was implemented on 1-4-2019 at the request of everyone that the loan of the deceased members of the society should not be a burden on their family members or sureties. We are allocating 0.5% of the 9% interest charged on loans. 8 members have died in the last 11 months. An amount of Rs. 5,48,421/- loan was waived off for 2 members under this scheme as shown in the table below. The scheme was introduced 7 years ago. Members can observe that this loan waiver scheme is running in accordance with our expectations.

**STATEMENT UNDER LOAN WAIVER SCHEME-2019 - FROM 01-04-2025 TO 10-03-2026**

| SNO | GLNO | NAME | EXP.DATE | AGE | EMPNO | Dept. | Unit | LOAN | ASSETS | Waive off |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 18696 | B.SRINU | 15.07.2025 | 38 | 20908W | PGS | NDV | 6,84,232 | 4,13,076 | 2,71,156 |
| 2 | 22363 | GORLA TALUPULU | 14.01.2026 | 43 | 23691 | DAS | DAS | 6,57,362 | 3,80,097 | 2,77,265 |
| | | | | | | | | | | **5,48,421** |

**డి) మరణ సహాయ నిధి (DBF) :** ఈ పథకమును తేది 1-05-2022న ప్రారంభించాము. పథకం ప్రారంభంలో 6774 మంది సభ్యులు స్వచ్ఛందంగా చేరారు. ఈ పథకంలో చేరిన సభ్యులు నెలకి 150 రూపాయలు చెల్లిస్తారు. ఎవరైనా సభ్యులు చనిపోతే అది ఎటువంటి మరణమైనా వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం సొసైటి చెల్లిస్తుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకంలో ఉన్న 8 మంది సభ్యులు మరణించారు. 5 మందికి రూ. 5లక్షల చొప్పున 25 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాము. వీరికి డి బి ఎఫ్ సహాయాన్ని మరణించిన సభ్యులు పని చేసిన యూనిట్లు, డిపార్టుమెంటులలోని అధికారుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు చెక్కులు అందించడం జరిగుతున్నది. దీనికి సహకరించిన అధికారులకు ధన్యవాదములు. ఈ పథకంలో నేటి వరకు 4,80,72,016/- లక్షల రూపాయల నిధులు జమ కాగా రూ. 2,10,72,016/- లు సొసైటీ దగ్గర మిగులు నిధులు ఉన్నాయి. మరణ సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు 54 మంది కుటుంబ సభ్యులకు 2,70,00,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ పథకం రూపకల్పన చేసినప్పుడు నెలకు 2 మరణాలు చొప్పున 24 మంది మరణిస్తారని గత సర్వేలు మరియు అనుభవాల అంచనాలతో ఈ పథకాన్ని రూపొందించాము. ప్రస్తుతానికి మరణాల సంఖ్య పథకం రూపొందించినప్పుడు వేసిన అంచనాలు కంటే తక్కువగానే ఉన్నాయి.

ఈ పథకం మీద పాలకవర్గం ఎప్పటికప్పుడు సభ్యులకు అవగాహన కలిగించడం వలన ఈ ఆర్థిక సంవత్సరంలో 99 మంది సభ్యులు పథకంలో చేరడం జరిగింది. వీరిలో కొంత మంది సభ్యులు పథకం ప్రారంభం నుండి నెలకి 150/-రూపాయల చొప్పున మొత్తం రుసుమును మూడు వాయిదాలుగా, మరి కొంత మంది వారి త్రిఫ్ట్ డిపాజిట్ నుండి చెల్లించి పథకంలో చేరారు. ఇంకా 248 మంది సభ్యులు పథకంలో చేరకుండా ఉండిపోయారు. ఇప్పటికైనా పథకంలో చేరని సభ్యులు చేరాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ పథకాన్ని సమీక్షించుటకు

**d) Death Benefit Fund (DBF):** This scheme was launched on 01-05-2022. At the time of its inception, 6,774 members voluntarily joined in the scheme. The members who joined in this scheme pay a subscription of Rs. 150/- per month. In the event of the death of any member, irrespective of the cause of death, the Society pays a financial assistance of Rs. 5,00,000 to the family members of the deceased. During the financial year 2025–26, 8 members in this scheme passed away. Financial assistance of Rs. 5,00,000/- each,totalling Rs.25, 00,000/-, was paid to 5 families of the deceased through the officers of the units and departments where the deceased members worked. We extend our thanks to the officers who have extended their cooperation in this regard. So far, a total fund of Rs. 4,80,72,016 /- has been collected under this scheme and an amount of Rs. 2,10, 72,016/- remains as surplus funds with the Society. Through the Death Benefit Fund, financial assistance amounting to Rs. 2,70, 00,000/- has been provided to 54 families to till date. At the time of designing this scheme, it was estimated based on past surveys and experience that there would be approximately 2 deaths per month, totalling 24 deaths per year. At present, the number of deaths is lower than the estimates made at the time of framing the scheme.

As the board of management has been continuously creating awareness among members about this scheme, 99 new members joined during the current financial year. Among them, some members paid the total amount from the date of inception in three instalments at the prescribed monthly subscription Rs. 150/-, while some others joined the scheme by paying the amount from their thrift deposits. However, 248 members have not yet joined the scheme. We once again request those members who have not yet joined, at the earliest. To review the scheme, a three-

ముగ్గురు సభ్యులతో కమిటీ వేశాము. వారు చేసిన సిఫార్సులకు అనుగుణంగా 150/– రూపాయల నెలసరి రుసుమును కొనసాగిస్తూనే మరణించిన సభ్యుల కుటుంబానికిచ్చే సహాయాన్ని రూ. 5,00,000/–ల నుండి 5,50,000/–రూపాయలకు పెంచి ఇవ్వాలని పాలకవర్గం నిర్ణయించింది. దీనిని మహాసభ ఆమోదించాలని కోరుతున్నాము.

member committee was constituted. Based on the recommendations made by the committee, the board of management has decided to continue the monthly subscription of Rs. 150/- and enhance the financial assistance to the bereaved family from Rs. 5, 00,000/- to Rs. 5, 50,000/-. We request that the General Body approve the same for implementation.

**STATEMENT UNDER DBF SCHEME-2022 -( FROM 01-04-2025 to 10-03-2026)**

| SNO | GLNO | NAME | EXP.DATE | AGE | TNO | Dept. | Unit | DBF |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 11714 | B NATABARA | 03.06.2025 | 57 | | B.V.YARD | B.V.YARD | **5,00,000.00** |
| 2 | 10857 | A.ACHAYYA | 06.07.2025 | 57 | 10060R | ELE | NDV | **5,00,000.00** |
| 3 | 18696 | B.SRINU | 15.07.2025 | 38 | 20908W | PGS | NDV | **5,00,000.00** |
| 4 | 15656 | K.KOTESWARA RAO | 14.08.2025 | 60 | 834 | DGNP | DGNP | **5,00,000.00** |
| 5 | 23082 | ELLAPU BALAJI | 29.09.2025 | 36 | 5159 | MOV | MOV | 5,00,000.00 |
| 6 | 23738 | MOLLI ESWARA RAO | 15.01.2026 | 40 | 8925 | MOV | MOV | papers not submitted |
| 7 | 22363 | GORLA TALUPULU | 14.01.2026 | 43 | 23691 | DAS | DAS | papers not submitted |
| 8 | 24218 | SANYASI NAIDU YEDLA | 21.01.2026 | 46 | TEL.OPTR | COMCEN | CIRCAR | under process |
| | | | | | | | | |
| | | | | | | | | 25,00,000.00 |

<u>**ఇ) ప్రమాద, ఆరోగ్య భీమా కొనసాగింపు :**</u> మన సొసైటి సభ్యులకు, వారి కుటుంబ సభ్యులకు ఉపయోగకరంగా ఉండడం కోసం గత 33 సంవత్సరాల నుండి ప్రమాద బీమా, ఆరోగ్య బీమా పథకాలను సొసైటీ ద్వారా అమలు జరుపుతున్నాము. ఈ ప్రయోజనం కావాలనుకునే సభ్యులకు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని పాలకవర్గం నిర్ణయించింది.

2025 – 26 సంవత్సరంలో 63,31,362/– రూపాయలు ప్రీమియం కేంద్ర ప్రభుత్వం విధించిన జి ఎస్ టి తో కలుపుకొని న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీకి చెల్లించాము. ఈ సంవత్సర కాలంలో కేవలం 20 లక్షల పాలసీకు సంబంధించి 1 క్లైము మాత్రమే

<u>**e) Personal Accident and Health Insurance scheme:-**</u> For the benefit of our Society members and their family members, we have been implementing Accident Insurance and Health Insurance schemes through the Society for the past 33 years. The Board of Management has decided to continue these schemes in the future as well for members who wish to avail themselves of these benefits.

During the year 2025–26, a premium amount of Rs. 63,31,362, including GST levied by the Central Government was paid to The New India Assurance Company Limited. During this policy period, only one claim was received under the Rs. 20 lakh policy. All documents

వచ్చింది. క్లెయిముకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలన్నీ ఇన్స్యూరెన్స్ కంపెనీకు చేరాయి. విచారణ జరుగుతుంది. 2026–27 సంవత్సరానికి ప్రమాద బీమా రెన్యువల్ చేయవలసి ఉంది. పాలకవర్గం అభ్యర్థన మేరకు ప్రస్తుతం కొనసాగుతున్న పాలసీతో పాటు అదనపు ప్రయోజనాలను కలపుకొని న్యూ ఇండియా వారు కొటేషన్ ఇవ్వడం జరిగింది. పాలకవర్గం న్యూ ఇండియా బీమా కంపెనీ వారితో ప్రీమియంకు సంబంధించి చర్చలు జరుపుతోంది. వివరాలను త్వరలోనే తెలియజేస్తాము. దీనిని సభ్యులు గమనించాలని కోరుతున్నాము.

**<u>గమనిక:</u>** ప్రమాద బీమా పాలసీ పిల్లలకు 5 నుండి 25 సంవత్సరాల వరకు మాత్రమే వర్తిస్తుంది. పాలసీ ప్రారంభించే సమయానికే ఉద్యోగంలో ఉన్నా, వివాహం అయినా (ఇండిపెండెంట్) పిల్లలకు ఎటువంటి కవరేజ్ వర్తించదు. సభ్యులపై ఆధారపడిన తల్లిదండ్రులకు లేదా అత్తమామలకు(రెండూ ఒకే సారి వర్తించవు) గరిష్ట వయోపరిమితి 70 సంవత్సరాల వరకు మాత్రమే వర్తిస్తుంది. ఈ పాలసీ పరిమితిల్లో లేనివారు రుసుము చెల్లించినా, ఈ పాలసీ వర్తించదని సభ్యులు గమనించగలరు.

**<u>మెడిక్లెయిమ్ :</u>** మన సభ్యులు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యాలు కోసం ఆరోగ్య బీమా (మెడిక్లెయిం) పాలసీను అమలు జరుపుతున్న సంగతి మీకు తెలుసు. సభ్యులు అనేక సంవత్సరాలుగా రూ. 20,000/– లు, 1,00,000/–ల పాలసీలలో కొనసాగుతున్నారు. ప్రభుత్వం ఇన్సూరెన్స్ చట్టంలో తీసుకు వచ్చిన మార్పుల వలన, మెడిక్లెయిం పాలసీ ద్వారా పొందే వైద్య సహాయానికి చాలా పరిమితులు విధించారు. చిన్న చిన్న జబ్బులకు లక్షల రూపాయలు మనం బిల్లులు చెల్లించాల్సి వస్తుంది. రూ. 20,000/– మెడిక్లెయిమ్ పాలసీ మనకోసం మాత్రమే కొనసాగిస్తున్నది. దీని ఉపయోగం తక్కువగా ఉన్నది. ఈ పథకంలో సభ్యుడు, సభ్యుని భార్య/భర్త, తల్లిదండ్రులు లేదా అత్తమామలకు(రెండూ ఒకే సారి వర్తించవు) మరియు పిల్లలు చేరవచ్చును. పాలసీ పూర్తి వివరాలను అతి త్వరలోనే తెలియజేస్తాము. సభ్యులు విషయాన్ని గమనించాలని కోరుతున్నాము.

relating to the claim have been submitted to the insurance company. The claim investigation is under process. The Accident Insurance policy is due for renewal for the year 2026-27. As per the request of the Board of Management, along with the existing policy, additional benefits (Add-On) have been proposed and a quotation has been submitted by The New India Assurance Company. The Board of Management is holding discussions with The New India Insurance Company regarding the premium. The details will be communicated shortly. Members are requested to take note.

**<u>Note:</u>** The Accident Insurance policy applies to children only between 5 and 25 years of age. Children who are employed and married (independent) at the time of commencement of the policy are not eligible for any coverage. For dependent parents or parents-in-law (both at a time are not covered ), the maximum eligible age is up to 70 years only. Members are requested to note that even if the premium is paid, the policy will not apply to those who do not fall within these eligibility criteria.

**<u>Mediclaim:</u>** As you are aware, the Society is implementing a Health Insurance (Mediclaim) policy to provide medical facilities to members and their family members. Members have been continuing in Rs. 20,000/- and Rs. 1, 00,000/- policies for several years. Due to amendments made by the Government in the Insurance Act, several restrictions have been imposed on medical assistance received under Mediclaim policies. For minor ailments, we are required to pay medical bills amounting to lakhs of rupees. The Rs. 20,000/- Mediclaim policy is being continued exclusively only for us. Its utilisation is low. Under this scheme, the member, spouse, parents or parents-in-law (both at a time are not covered )and children can join the scheme. The full details of the policy will be furnished very shortly. Members are requested to take note.

వ్యక్తిగత ప్రమాద బీమా పథకం 16-04-2026 నుండి ఆరోగ్య భీమా పథకం 22-04-2026 నుండి అమలులోకి వస్తుంది. ఈ స్కీమ్ లో ఇప్పటికే ఉన్న వారి సభ్యత్వం రెన్యువల్ చేయబడుతుంది. కొత్తగా చేరదలుచుకున్న వారు, ఇటీవల నామకరణంలో మార్పులు చేసినా(ధ్రువీకరణ పత్రం సమర్పించాలి), ఇప్పటికే కొనసాగుతూ మరణించిన పాలసీదారుల పేర్లను తొలగించాలనుకునేవారు మరియు విరమించు కోవాలనుకునే వారు రాతపూర్వక దరఖాస్తు ద్వారా సొసైటీకి తెలియజేయాల్సి ఉంటుంది. దరఖాస్తు ఫారాలు పాలకవర్గ సభ్యుల వద్ద, సొసైటిలోనూ లభ్యమవుతాయి.

మెడిక్లెయిమ్ సంబంధించిన లావాదేవీలన్నీ VIDAL Health Pvt Ltd. వారు చూస్తున్నారు.ఆఫీసు చిరునామా: సీతం పేట, సిటీ బ్యాంకు ప్రక్క రోడ్డు(నేషనల్ హైవే)లో ఉన్నది. ఫోన్ నెంబర్లు 0891-2754316, 6670197.

**ఎఫ్) స్వీటు క్యాలెండర్ మరియు ఐడి కార్డ్ కవర్లు పంపిణీ, ధరల వివరాలు :** మన సొసైటి 2026 ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా క్యాలెండర్ మరియు సంఘం డెయిరి నుంచి 400 గ్రాముల స్వీట్ (200 గ్రాముల దూద్ పెడ మరియు 200 గ్రాముల బాదం రాకి) మార్కెట్ లో రూ. 270/-లకు అమ్ముతున్న దానిని మనకి 248/- రూపాయలకే వారి ట్రాన్స్‌పోర్ట్ ద్వారా సరఫరా చేశారు. ఐడి కార్డ్ కవర్ ను ఈ సంవత్సరం కూడా సభ్యులకు ఇవ్వడం జరిగింది. సభ్యుల సలహాలను పరిగణలోకి తీసుకున్న పాలకవర్గం సంఘం డెయిరీను ప్రత్యక్షంగా సందర్శించి స్వీట్లు తయారీ విధానం, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించింది. ఆటోమైజడ్ వ్యాక్యుమ్ ప్యాకింగ్ యంత్రాలను ఉపయోగ పెట్టి 21 రోజులు వరకు వినియోగించే విధంగా తయారు చేస్తున్నామని డెయిరి అధికారులు తెలియజేశారు. సభ్యులు అందరూ స్వీట్లు బాగున్నాయని ప్రశంసించారు. వచ్చే సంవత్సరం ఏ స్వీట్ ఇస్తే బాగుంటుందో సభ్యులు సూచనలు, సలహాలు రాత పూర్వకంగా సొసైటీకి తెలియజేయాలని కోరుచున్నాము. ఈ సంవత్సరం కొనుగోలు చేసిన ధరల వివరాలు ఈ క్రింది పట్టికలో ఇస్తున్నాము పరిశీలించగలరు.

The Personal Accident Insurance Scheme will come into effect from 16-04-2026 and the Health Insurance Scheme will come into effect from 22-04-2026. The existing policyholders of those in the scheme will be renewed. Those who wish to enrol newly, those who have recently made changes in their name (supporting document to be submitted), those who want to remove the names of policyholders who have already expired, and those who wish to withdraw from the scheme must submit a written request to the Society. Application forms are available with the board of directors, delegates and at the Society office.

All Mediclaim related transactions are being handled by VIDAL Health Pvt Ltd..“Office Address: Seetham Peta, beside Citibank Road (on National Highway). “Phone Numbers: 0891-2754316, 6670197.

**f) Distribution of Sweet, Calendar, ID Card Covers and Price Details:** On the occasion of the New Year 2025, our Society distributed a Calendar and a 400 Gram sweet pack (200 grams of Doodh Peda and 200 grams of Badam Raki) from the Sagham Dairy. The same sweet pack, which is being sold in the market at Rs. 270/- was supplied to us at a rate of Rs. 248/-, including transportation by the Dairy. The ID card covers were also distributed to the members this year. Taking into consideration the suggestions of the members, the board of management directly visited the Society Dairy and inspected the sweet preparation process and quality standards. The Dairy officials informed that the sweets are prepared using automated vacuum packing machines, ensuring a shelf life of up to 21 days. All members appreciated the quality of the sweets. Members are requested to submit their suggestions in writing to the Society regarding which sweets would be preferable near. The purchase price details for this year are provided in the table below for your perusal.

## New Year Compliment Expenditure

| S.NO | ITEM | Tot.Qty | Unit | Rate in Rs. | Total Paid(Rs.) |
|---|---|---|---|---|---|
| 1 | Sweet | 7648 | 400 grms | Rs. 248.00 | 18,96,704.00 |
| 2 | Calendar Small | 8800 | One | Rs. 37.80 | 3,32,640.00 |
| 3 | Calendar-Office | 900 | One | Rs. 85.00 | 76,500.00 |
| 4 | ID Card Cover | 7800 | One | Rs. 26.60 | 2,07,480.00 |
| | | | | **TOTAL** | **25,13,324.00** |

**జి) రక్తదాన శిబిరం :** ప్రతి సంత్సరం సొసైటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయం సభ్యులందరికీ తెలుసు. అందులో భాగంగానే అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకుని తేది 21-11-2025న (శుక్రవారం), కళామేఘా ఏసి ఆడిటోరియం, మేఘాద్రిపేట నందు రక్తదాన శిబిరాన్ని నిర్వహించాము. అమ్మ బ్లడ్ బ్యాంక్ ద్వారా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 312 మంది సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యకరమానికి ముఖ్య అతిథిగా గౌరవ Surg capt Kaustuv Chatterjee, PMO, ND(V) వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు, విజయవంతం చేయుటకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పాలకవర్గం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా సొసైటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో సభ్యులందరూ విరివిగా పాల్గొని సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**హెచ్) క్రీడాకారులకు అభినందన కార్యక్రమం :** సొసైటి ప్రణాళికలో ప్రకటించిన దాని ప్రకారం సభ్యులు మరియు సభ్యుల పిల్లలు జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పతకాలు సాధించిన వారికి, పాల్గొన్న వారికి అభినందన కార్యక్రమం చేయాలని పాలకవర్గం

**g) Blood Donation Camp:** Blood Donation Camp: All members are aware that the Society is conducting voluntary service activities every year. As part of this, on the occasion of the International Year of Cooperatives, a Blood Donation Camp was organised on 21-11-2025 (Friday) at Kalamegha AC Auditorium, Meghadripeta Colony. The camp was conducted through Amma Blood Bank, in which 312 members and their family members participated and donated blood. The Chief Guest for the program was Respected Surg Capt Kaustuv Chatterjee, PMO, ND(V). The Board of Management expresses its special thanks to the officers who participated in the program and to everyone who extended their cooperation in making the event a success. We request all members to continue extending their wholehearted support and actively participating in the Society's voluntary service activities in the future as well.

**h) Congratulatory Program for Sportspersons:** As announced in our Society's action plan, the Board of Management resolved to organise a congratulatory program for members and the children of members who participated in National and International level sports events, including those who won medals

నిర్ణయించింది. దీనికి సంబంధించి అంతర్జాతీయ స్థాయికి 19 మంది, జాతీయ స్థాయికి 26 మంది కలిపి 45 మంది మొత్తంగా ఎంపికయ్యారు. తేది.18-11-2025 (మంగళవారం) విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలతో పాటు క్రీడాకారులకు జ్ఞాపికలు బహూకరణ, అభినందన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన అధికారులు, క్రీడాకారులకు మరియు సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము.

<u>ఐ) సొసైటి ప్రతినిధుల మహాజనసభలు హాజరు గురించి:</u> సహకార చట్టం ప్రకారం సంవత్సరానికి రెండు సార్లు సొసైటీ మహాజన సభలు జరపాలి. 2023 నుండి నేటి వరకు 6 ప్రతినిధుల మహాజన సభలు జరిగాయి. పాలకవర్గానికి సభ్యులకు మధ్య సంధానకర్తలుగా ఉండడంతో పాటు, ప్రజాస్వామ్య యుతంగా నిర్ణయాలు చేయడంలో కీలక భూమిక పోషించవలసిన సొసైటీ ప్రతినిధుల హాజరు మహాజన సభకు సంతృప్తికరంగా ఉండడం లేదు. ఎన్నికైన 51 మంది ప్రతినిధులు ఏ ఒక్క మహాజన సభకూ హాజరు కాలేదు. 67 మంది ఒక్క మహాజన సభకు మాత్రమే హాజరైనారు. ప్రతినిధులందరూ మహాజనసభకు హాజరై చర్చలలో పాల్గొని సొసైటీ పురోగతికి తమ అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరుతున్నాము. రాబోయే మహాసభకు కూడా సభ్యులు హాజరు కాకపోతే, నిబంధనల ప్రకారం మూడు మహాసభలకు వరుసగా హాజరు కాని వారిని మహాసభ నిర్ణయం మేరకు తొలగించే అధికారం పాలకవర్గమునకు ఉన్నది. మహాజనసభ ప్రతినిధులు అందరూ పై విషయాలను గమనించి సొసైటీ మహాసభలకు హాజరు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

as well as those who represented at such levels. In this regard, a total of 45 sportspersons were selected 19 at the International level and 26 at the National level. On 18-11-2025 (Tuesday), along with the Educational Scholarship Program, a felicitation ceremony was conducted wherein mementoes were presented to the sportspersons and they were duly honoured. We extend our sincere thanks to the officers who supported the program and to the sportspersons and members who participated and made the event successful.

**<u>i) Regarding the attendance of Society Representatives at the General Body Meetings:</u>** Under the Co-operative Act, the Society must hold General Body Meetings twice a year. From 2023 to date, six Representatives' General Body Meetings have been held. However, the attendance of Society representatives, who are expected to act as intermediaries between the Board of Management and the members and play a key role in taking democratic decisions, has not been satisfactory. Out of all elected representatives, 51 have not attended even a single General Body Meeting. Further, 67 representatives have attended only one meeting. All representatives are requested to attend the General Body Meetings, actively participate in the discussions and express their valuable suggestions and advice for the progress of the Society. If members fail to attend the upcoming General Body Meeting as well, the Board of Management has the authority, as per the rules and subject to the decision of the General Body, to remove those

**జె) సభ్యులు, ష్యూరిటీలు మరియు జాగ్రత్తలు :** మన సొసైటీలో సభ్యులు రుణం పొందాలంటే ఇద్దరు ష్యూరిటీలు ఉండాలి. మరో ఇద్దరితో సాక్షి సంతకాలు చేయించాలి. సభ్యుడు తీసుకున్న మొత్తం రుణానికి వీరు బాధ్యులుగా ఉంటారు. సభ్యుని అవసరార్ధం కావాలనుకుంటే 10 రికవరీల (చెల్లించిన 10 నెలల అసలు) తర్వాత తిరిగి రుణం పొందే సౌలభ్యం ఉందని సభ్యులందరికీ తెలిసిన విషయమే. అలా తీసుకునే రుణానికి చివరిగా సంతకాలు పెట్టే ష్యూరిటీలు అతని మొత్తం రుణానికి బాధ్యులు అవుతారని గమనించగలరు. రుణం పొందే సభ్యులు ఇప్పటికే సొసైటీలో ఉన్న తమ మొత్తం రుణాన్ని సంతకాలు పెట్టే వారి ష్యూరిటీలకు విధిగా తెలియపరచాలి. అలాగే ష్యూరిటీలు పెట్టే సభ్యులు కూడా తమ బాధ్యతగా పూర్తి సమాచారం తెలుసుకుని సంతకాలు పెట్టాలని కోరుతున్నాము.

